# నేరాల నివారణ,నేర చేదనే లక్ష్యంగా పనిచేయండి

## మల్టీజోన్-1ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్



జగిత్యాల్ జిల్లా (వాయిస్ టుడే) జనవరి31 : ప్రజా సమస్యలపై సత్వరంగా స్పందించండి శాంతిభద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించండి. శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా ఎస్పీ నేతృత్వంలో పోలీసు అధికారులు, సిబ్బంది పనితీరు భేష్. మల్టీజోన్-1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్ జిల్లాలోని డిఎస్పి, సి.ఐ,ఎస్.ఐ స్థాయి అధికారులతో జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఐజి కి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ బలగాలచే గౌరవవందనం స్వీకరించారు. ఈ సదర్బంగా జిల్లా ఎస్పి జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు పోలీస్ అధికారుల యొక్క పనితీరు,జిల్లాలో నమోదైన కేసుల యొక్క వివరాలను ఐజిపి కి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ఉమెన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్,నేర నియంత్రణ, కేసుల విచారణ తీరు,శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకోవలసిన ప్రత్యేక చర్యల గురించి చర్చించడం జరిగింది. క్షేత్రస్థాయిలో పోలీస్ అదికారులకు, సిబ్బంది ఎదురవతున్న సమస్యలను కూలంకషంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి పలు విలువైన సూచనలు ఇచ్చారు.

ఈ సందర్భంగా మల్టీజోన్-1 ఐజి.చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్ మాట్లాడుతూ.... సమర్థవంతమైన పోలీసు వ్యవస్థతోనే శాంతి భద్రతల వ్యవస్థ పటిష్టంగా ఉంటాయని అన్నారు. సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించే విధంగా పోలీస్ అధికారులు,సిబ్బంది కృషి చేయాలని నిజాయితీ తో విధులు నిర్వహిస్తూ,పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ఠలు తీసుకవచ్చే పోలీస్ అదికారులకు,సిబ్బందికి అండగా నిలుస్తానని అన్నారు. జిల్లాలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపులోనే ఉన్నాయని,జిల్లా ఎస్పీ నేతృత్వంలో పోలీస్ అధికారులు,సిబ్బంది శాంతిభద్రతల గురించి చేస్తున్న కృషి అభినందనీయమని వారి యొక్క పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. ఎస్పి, డిఎస్పి లు క్రమం తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను ప్రత్యక్షంగా సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని,తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. రోజువారీ పెట్రోలింగ్ ను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. నేరస్తులను పట్టుకోవటంలో, నేరపరిశోధనలో,సాంకేతిక ఆధారాలను సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని,వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వలని,మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని,షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా మరియు వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని,ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపీఎస్,డిఎస్పి లు రఘు చంధర్, రాముల, రంగా రెడ్డి, డి సి ఆర్ బీ ఐ,ఎస్ బి, ఐ టి కోర్, సి సి ఎస్,ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్అలీఖాన్,రఫీక్ ఖాన్, శ్రీనివాస్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్,వేణు,సి.ఐ లు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి,రవి,నిరంజన్ రెడ్డి, కృష్ణ రెడ్డి,సురేష్,ఎస్.ఐ లు,డి సి ఆర్ బి,ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.



## జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కే. శ్రీనివాసరావుకు ఆత్మీయ సన్మానం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 31: సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు సిపిపి డిపార్ట్మెంట్ ఆధ్వర్యం లో తేదీ శుక్రవారము నాడు సింగరేణి సంస్థ లో వివిధ ఏరియా లో వివిధ హొదాలలో పని చేసి ప్రస్తుతము కార్పొరేట్ పరిధిలోని పర్సనల్ డిపార్ట్మెంట్ నందు జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సిగా పనిచేస్తూ శుక్రవారం న పదవీ విరమణ పొందుతున్న సంధర్భముగా జిఎం (పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కే. శ్రీనివాస రావు ని డైరక్టర్(పి&పి) & పా జి.వేంకటేశ్వర రెడ్డి పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

. ఈ సందర్భంగా డైరక్టర్(పి&పి) & పా జి.వేంకటేశ్వర రెడ్డి వివిధ డిపార్ట్మెంట్ల జనరల్ మేనేజర్లు మాట్లాడుతూ... జిఎం (పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కే. శ్రీనివాస రావు సింగరేణి సంస్థ పర్సనల్ డిపార్ట్మెంట్ లో 34 సంవత్సరాల సుధీర్ఘ సర్వీసులో సింగరేణి సంస్థ లో పలు పదవుల్లో క్రమ శిక్షణ తో, అంకిత భావముతో విధులు నిర్వహించి స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందారని, పర్సనల్ డిపార్ట్మెంట్ విభాగానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమములో డైరక్టర్(పి&పి) & పా జి.వేంకటేశ్వర రెడ్డి, పదవీ విరమణ పొందుతున్న జిఎం (పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కే. శ్రీనివాస రావు గారితో పాటు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(క్వాలిటి)ఏ.రవి కుమార్ జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, జిఎం(సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్, జిఎం(పర్సనల్) ఐఆర్ &పిఎం కవితా నాయుడు, జిఎం(ఎక్స్ప్లోరేషన్) బి.శ్రీనివాస రావు, జిఎం(ఈ%ఢ%ఎం) స్టోర్స్ పి. ఎలిశా,జిఎం(సెక్యూరిటీ) సిహెచ్.లక్ష్మీనారాయణ, జిఎం(ఈ%ఢ%ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు, జిఎం(ఐ%ఢ%పిఎం) బి.శ్రీనివాస రావు, జిఎం(ఎన్విరాన్మెంట్) బి.సైదులు, జిఎం(పర్చేస్) ఎం.విజయ భాస్కర్ రెడ్డి, ఏజిఎం(ఎస్టేట్స్) ఎన్.రాధా కృష్ణ, ఇతర జిఎం లు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రగతి వనం పార్క్ నందు ఉచిత యోగ శిబిరం ఏర్పాటు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జ31: కొత్తగూడెం ఏరియాలోని నూతనంగా ఆధునికరించిన రుద్రంపూర్ ప్రగతి వనం పార్క్ నందు యోగ నేర్చుకొనుటకు ఆసక్తిగల ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు కొత్తగూడెం పట్టణ పరిసర ప్రాంత ప్రజలు కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ నందు సంప్రదించి వారి యొక్క పేరులు నమోదు చేసుకోగలరని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని యోగా ద్వారా ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతంగా జీవించొచ్చని అలాగే యోగ చేయడం ద్వారా అనేక అనారోగ్య రుగ్మతలను తొలగిపోతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ ఉచిత యోగ శిబిరం శనివారం నుండి ప్రారంభం అవుతుందన్నారు.



## తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 31: తెలంగాణ కాంగ్రెస్ లీగల్ సేల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటిస్తారని లీగల్ సెల్ వైస్ చైర్మన్ బి. సంజయ్ కుమార్ తెలిపారు తెలిపారు. మొదట భద్రాచలం వెళ్లి అక్కడ న్యాయవాదులతో భేటీ అయిన తర్వాత, కొత్తగూడెం చేరుకుంటారని, కొత్తగూడెం లో న్యాయవాదుల తో ఇష్టా గోష్టి సమావేశం తర్వాత ఖమ్మం జిల్లా పర్యటన కు వెళతారని ఈ ప్రకటన లో పేర్కొన్నారు.

## గ్రామ గ్రామాల్లో బౌద్ధ బిక్షుల ప్రచారం



ఇబ్రహీంపట్నం.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి31: జగిత్యాల్ జిల్లా మెటుపల్లి లో ఫిబ్రవరి 2వ తారీఖు ఆదివారం రోజున నిర్వహించే బౌద్ధమహసభకు రావాలని కోరుతూ గ్రామ గ్రామాల్లో మహిళను కుల సంఘాలను యువతను కలుస్తూ బీహార్ రాష్ట్రం నుంచి వచ్చిన బౌద్ధ గురువులు బంతే సత్య బోధి,బుద్ధ రతన్ ప్రచారం చేస్తూ ఈరోజు ఇబ్రహీంపట్నం మండల్ కోమటి కొండాపూర్ గ్రామంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దయ్యు రఘు, గోరుమంతుల సురేందర్,సోమిడి మహేందర్,బన్న రాకేష్,పెద్దులు, సుద్దమ్స్,నర్సయ్య,సత్యనారాయణ,వినోద్,గంగాధర్,ప్రచార కార్యక్రమాలు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ 77వ జయంతి ఉత్సవం

## ప్రజలే గద్దర్ నిజమైన వారసులు జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి




వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 1 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు ప్రజా యుద్ధనౌక గద్దర్ 77వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వలక్ష్మారెడ్డి మాట్లాడుతూ గద్దర్ ప్రజలను చైతన్య పరచడం పాటల రూపంలో ప్రజలకు న్యాయం చేయడానికి తన జీవితకాలం పోరాటం చేసి ప్రజలను సామాజిక ఉద్యమాలలో ఉత్తేజపరిచి ప్రజలకు వారి యొక్క జీవన విధానం సమాజంలో వారికి జరుగుతున్న అన్యాయాలపై పోరాటం చేసి తన జీవితకాలం కుటుంబాన్ని దూరం చేసుకుని ప్రజలకు శ్రేయస్సు కోసం పాటుపడ్డాడని తెలియజేశారు అంతేకాకుండా గద్దర్ యొక్క విగ్రహాన్ని హుస్నాబాద్ ప్రాంతంలో ఆవిష్కరణ చేసుకోవాలని మరియు స్థూపం యొక్క నిర్మాణాన్ని ప్రభుత్వ సహకారంతో చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు భారత దేశాన్ని పట్టిపీడిస్తున్న ఆర్ఎస్ఎస్ భావజాల సిద్ధాంతాలు భారతదేశ వినాశనానికి పనిచేస్తున్నాయని గద్దర్ లాంటి వ్యక్తికి పదవులు అవసరం లేదని ప్రజలే పదవులని ఇలాంటి వాటిని ఎన్నో తునప్రాయంగా ప్రజల వ్యక్తి అని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ సందర్భంగా జెఏసి కో కన్వీనర్ వీరన్న యాదవ్ మాట్లాడుతూ గద్దర్ కు పదవులతో పనిలేదని ప్రజల యొక్క యోగక్షేమాలు తనకు ముఖ్యమని తనకు 32 సంవత్సరాల అనుబంధం ఉందని అంతేకాకుండా ఆయన తన జీవితకాలంలో ఏ రోజు కూడా తన కుటుంబం గురించి కాకుండా ఎప్పుడో ప్రజల గురించి ఆలోచన చేసే వాడని మరియు హుస్నాబాద్ ప్రాంతానికి గద్దర్ కు చాలా అనుభవం ఉందని చాలాసార్లు హుస్నాబాద్ ప్రాంతానికి వచ్చి ఇక్కడ జరుగుతున్న అన్యాయాలపై సమస్యలపై ఎప్పుడూ చర్చించేవారని ప్రజా ఉద్యమాలే ప్రాణంగా గద్దర్ పనిచేశారని కేంద్ర ప్రభుత్వం ఆయనకు గౌరవం ఇవ్వకుండా ప్రజలే ఆయనకు పెద్ద గౌరవం ఇచ్చా రని ప్రజాయుద్ధ నౌకగా ఆయనకు గొప్ప పదవి లభించిందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడ%శీ% లింగమూర్తి మాట్లాడుతూ గద్దర్ ప్రజల మనిషిని గద్దర్ 77వ జయంతికి తనకు కూడా అవకాశం ఇచ్చినందుకు జేఏసీకి ధన్యవాదాలు తెలిపారు అంతేకాకుండా గద్దర్ ప్రజల మనిషి అని గద్దర్ యొక్క విగ్రహం రూపకల్పనలో మరియు స్తూపం నిర్మించడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ఎల్లవేళలా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని మంత్రి ప్రభాకర్ కు ఈ విషయం తెలియజేస్తామని ప్రాంతానికి గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి మరియు స్థూపాన్ని నిర్మించి హుస్నాబాద్ యొక్క ఖ్యాతిని నలుగు దిక్కులా వ్యాపించే విధంగా ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్ దేగల సారయ్య వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి వైస్ చైర్మన్ బంక చందు కాంగ్రెస్ నాయకులు వెన్న రాజు మైదం శెట్టి వీరన్న పెరుమళ్ళ నరస గౌడ్ అఖిలపక్షం నాయకులు టిఆర్ఎస్ నాయకులు సుధాకర్ సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ గడిపే మల్లేష్ మరియు వివిధ పార్టీల ల నాయకులు ప్రజాసంఘాల నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటికో ఉద్యోగం,దళితున్ని ముఖ్యమంత్రి, మూడెకరాల భూమి ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 31 : జగిత్యాల జిల్లా మెటుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పత్రిక సమావేశంలో మాట్లాడుతూ.......... తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజల భవిష్యత్తు అగాధంలోకి నెట్టి అవినీతి పునాదులపై ఫామ్ హౌస్ లు నిర్మించుకున్న కల్వకుంట్ల కుటుంబమా కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేసేది మీరా అని అన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే మొట్టమొదటి ముఖ్యమంత్రిగా దళితున్నే చేస్తానని హామీ ఇచ్చి దళితులను దగా చేసిన కుటుంబం ఆ రోజు నుంచి మోసాలను ప్రారంభించి దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారు. కేజీ టు పీజీ అంటూ విద్యార్థులను మోసం చేశారని ముఖ్యంగా తెలంగాణ ప్రజలు పోరాటం చేసిందే నీళ్లు నిధులు నియామకాల కోసం అని ఉద్యోగ కల్పనంతా కేవలం కల్వకుంట్ల కుటుంబమే ఉద్యోగాలు కల్పించుకున్నదని అందులో మీ తండ్రి ఎమ్మెల్యే అయితే ఆ తర్వాత టికెట్ నీకు ఇప్పించుకున్నాడని, తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు బిఆర్ఎస్ 10 సంవత్సరాల పరిపాలనలో ఎందుకు చేపట్టలేదని,రెండవది నీళ్లు కాలేశ్వరం ప్రాజెక్టు పేరు చెప్పి కల్వకుంట్ల కుటుంబం లక్ష కోట్లు దోచుకున్నదని అందులో మీ తండ్రి కూడా 100 కోట్ల కాంట్రాక్టు చేసి ప్రాజెక్టు కూలిపోవడానికి మీ కల్వకుంట్ల కుటుంబమే కారణమని లక్ష కోట్లు దోచుకున్నారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అమ్ముకున్నాడని మీ తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్



రావు ను కెసిఆర్ ఎందుకు సస్పెండ్ చేశారు.

### ప్రజల ముందు చెప్పగలవా సంజయ్ అని నిలదీశారు..

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నిర్మించినటువంటి నాగార్జునసాగర్ శ్రీ రామ్ సాగర్ ఎల్లంపల్లి శ్రీపాద సాగర్ కడెం తదితర ఎన్నో ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల జీవితాలతో కల్వకుంట్ల కుటుంబం చలగాటమాడుకున్నారని అన్నారు. నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్థాపించినటువంటి ముత్యంపేట నిజాం చక్కెర ఫ్యాక్టరీని ముయించి వేసిన ఘనత మీ కల్వకుంట్ల కుటుంబానిదని మీరా రైతుల గురించి మాట్లాడేది. హామీల గురించి మాట్లాడేది అని అన్నారు. అలాగే దేశ స్వాతంత్ర పోరాటంలో భాగంగా ఆరోజు మహాత్మా గాంధీ స్థాపించిన టువంటి మెటుపల్లి ఖాదీ గ్రామ ఉద్యోగ ప్రతిష్టన్ అధ్యక్షుడిగా మీ తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఖాదీ బోర్డు కు సంబంధించిన భూములు పూడూరు కిసాన్ నగర్ తదితర ప్రాంతాల్లో అక్రమాలకు పాల్పడి కారు చౌకగా అమ్ముకుని కమిషన్లు దండుకున్న కుటుంబం మీదని మీరా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల గురించి మాట్లాడేది అని జువ్వాడి కృష్ణారావు నీలదీశారు. కాంగ్రెస్ పార్టీ గత శాసనసభ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినటువంటి హామీలన్నీ కూడా ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేశామని అలాగే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ కూడా ఇస్తున్నామని రుణమాఫీ కూడా చేశామని త్వరలో మిగతా రుణాలను కూడా ప్రభుత్వం మాఫీ చేసి చూపిస్తుందని జువ్వాడి కృష్ణారావు అన్నారు.

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని ఎన్నికలయ్యాక ప్రజల్ని మోసం చేసే కల్వకుంట్ల కుటుంబం కాదు కాంగ్రెస్ పార్టీ అంటే అని 2004 ఎన్నికల సమయంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ కరీంనగర్ సభలో తెలంగాణ ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ ఇవ్వకపోయి ఉంటే మీ పరిస్థితులు ఏ విధంగా ఉండే ఒక్కసారి ఆలోచించుకోండి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మీ కుటుంబ ఆర్థిక స్థితిగతులు ఏమిటి ఈరోజు మీ కుటుంబా ఆర్థిక స్థితిగతులు ఏమిటి ఇన్ని ఆస్తులు ఏ విధంగా వచ్చాయని ఇన్ని ఫార్మ్ హౌస్ లో ఏ విధంగా నిర్మించుకున్నారని కృష్ణారావు నిలదిశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జట్టిలింగం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,యామ రాజయ్య, మార్గం గంగాధర్,ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రాంప్రసాద్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, పూదారి నర్సాగౌడ్,మాజీ జెడ్పిటిసి కొంతం రాజం,మైనార్టీ అధ్యక్షులు ముఖిమ్,బత్తుల భరత్,గాజా రాజారెడ్డి,దేవుళ్ళపెల్లి శంకర్, రాజగోపాల్, బుర్ర మహేందర్, సూరి, రమేష్, లింగారెడ్డి, నాగేష్, మల్లికార్జున్, రామానుజన్ తదితరులు పాల్గొన్నారు.